# బతుకమ్మ

1 డిసెంబర్ 2024

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



హేమంత సంతసం

క్యాలెండర్ పేజీల వెనకాల దాగిన రుతువులతో ఓసారి మమేకం అయితే... జీవం విలువ తెలుస్తుంది. దేనికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలో అర్థం అవుతుంది. తాత్వికత అలవడు తుంది. అందుకే ఆధ్యాత్మికంగా, ఆరోగ్యపరంగా, అక్షరయానంగా హేమంతరుతువు మన జీవితంలో భాగమైన తీరును ఓసారి చూద్దాం!

8



7 నయా మాల్



15 ఈ నెల్లో... ఓ పువ్వు పుట్టింది!

16 కథ..

24 జాయ సేనాపతి..



31 కార్వాన్ కబుర్లు


హవ్వ!

## రెప్పపాటు



**రెప్పపాటు...** ఈ పదం దశాబ్ద కాలం పాటు తెలంగాణలో పరమ సత్యంగా పల్లవించింది. గడిచిన ఏడాదిగా శుద్ధ అబద్ధమై ప్రతిధ్వని స్తున్నది. ఓ సంకుచిత పాలకుడు, అతని సచివుల నోటివెంట దొర్లిన అసత్య వచనాల్లో 'రెప్పపాటు'దే పైచేయి. ఏమరుపాటుగా వేసిన ఓటు ఎంతటి చేటుగా పరిణ మిస్తున్నదో ఈపాటికే తెలంగాణవాసులకు అనుభవంలోకి వచ్చి ఉంటుంది. ఉమ్మడి రాజ్యంలో తెలంగాణకు ఉన్న కరెంటు కష్టాలను రెప్పపాటులో దూరం చేసిన నేత ఉద్యమనా యకుడు. కరెంటు వస్తే వార్తగా ఉన్న తెలంగాణ పల్లెలను.. కరెంటు పోతే వార్త అన్న స్థాయికి తీసుకొచ్చిన క్రెడిట్ ఆయ నకు దక్కుతుంది. కానీ, అదేం గ్రహపాటో కానీ, రెప్పపాటులో పరిస్థితులన్నీ మారిపోయాయి. 'ఏంటీ కరెంటు కో..?' అని పాత్రికేయుల ప్రశ్న పూర్తవ్వకముందే.. 'రెప్పపాటు కూడా కరెంటు పోతలేదు..' అని సత్యదూరమైన మాటలు నొక్కి వక్కాణిస్తున్నారు పదవుల్లో ఉన్నవాళ్లు. కానీ, వాస్తవ పరిస్థి తులు ఇందుకు పూర్తి భిన్నం.

రెండు వారాల కిందట కొండగట్టు క్షేత్రంలో ఈ పాలకుల నయవంచన బట్టబయలైంది. అక్కడికి వచ్చిన వందల మంది భక్తులకు రెప్పపాటులో కనువిప్పు కలిగింది. తెలంగాణకే తల మానికమైన కొండగట్టు అంజన్న ఆలయంలో సాయంత్రం ఆరు గంటలా ఐదు నిమిషాలకు పుటుక్కున కరెంటు పోయింది. వీచే గాలి అప్పుడప్పుడూ స్తంభించినట్టు అనిపి స్తుంది కదా! ఆ చందాన ఎప్పుడూ ఉంటుందని చెబుతున్న కరెంటు ఒకట్రెండు నిమిషాలు పోవడం పెద్ద విషయం కాదను కున్నారంతా! పైగా పాలకురవారు సెలవిచ్చినట్టు రెప్పపాటులో వస్తుందిలే అనుకొని.. రెప్పవాల్చకుండా నాలుగైదు నిమిషాలు వేచి చూడటమూ జరిగింది. అయినా రాదే! రాములోరి జీవి తంలో కోటి కాంతులు నింపిన ఆంజనేయుడి ఆలయ ప్రాంగ ణంలో చిమ్మ చీకట్లు. గర్భాలయంలో మటుకు జనరేటర్ శక్తి కూడదీసుకొని కొన్ని లైట్లు వెలిగాయి! ఆలయం చుట్టూ మాత్రం అంధకారం. పది నిమిషాలు గడిచాయి. కరెంటు రాలేదు. పదిహేను నిమిషాలు కరిగిపోయాయి రాలేదు! క్యూలై న్‌లో ఉన్న భక్తులంతా 'కోరి తెచ్చుకున్నం.. కొరివితో తలగో క్కుంటున్నం' అని చెవులు కొరుక్కున్నారు. వాళ్లయినా ఎంత సేపని రెప్పవాల్చకుండా ఉండగలరు. కిటకిట తలుపులు టక టక కొట్టుకుంటున్నా.. చీకటి చిక్కబడుతుందే కానీ, వెలుగులు రావే! పాతిక నిమిషాలయ్యాక కరెంటు వచ్చింది. కాల ప్రమా ణంలో రెప్పపాటు అంటే.. నాలుగు సెకన్ల నిడివి. ఈ లెక్కన.. నిమిషానికి పదిహేను, పాతిక నిమిషాలకు 375 రెప్పపాట్ల కాలం పాటూ.. కొండగట్టులో కరెంటు కొండెక్కింది. ప్రస్తుత పాలకుడి నేర్పరితనం కొడిగట్టినట్టు మరోసారి నిరూపితమైంది. భవిష్యత్ విధాతగా పేరున్న ఆంజనేయుడి సన్నిధిలో మన తెలంగాణ విష్యత్తుకు ఎవరు అవసరమో తేటతెల్లమైంది!!

• కోబ్రా


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com